రాజీయే రాజమార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి
- కోర్టుల్లో లోక్‌అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

సిద్దిపేట టౌన్: రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం అందజేస్తున్న న్యాయమూర్తి సాయిరమాదేవి

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 28: ఇరువర్గాలు రాజీ చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవడమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వరంలో సిద్దిపేట కోర్టు ఆవరణలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌కు మంచి స్పందన వచ్చిందనిన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో 5240 క్రిమినల్, 61 సివిల్ కేసులను పరిష్కరించామన్నారు. 27 మోటార్ ప్రమాద కేసులను పరిష్కరించి రూ.2 కోట్ల 52 లక్షల 70 వేలను బాధితులకు పరిహారం రూపంలో అందజేశారు. కార్యక్రమంలో జడ్జిలు స్వాతి రెడ్డి, మిలింద్ కాంబ్లే, చందన, శ్రావణియా దవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, న్యాయవాదులు ప్రవీణ్‌రెడ్డి, రవీందర్, ప్రకాశ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, సెప్టెంబర్ 28: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం గజ్వేల్ కోర్టు ఆవరణలో బ్యాంకు, క్రిమినల్ కేసులతో పాటు వివిధ రకాల 1406 కేసుల పరిష్కారం అయ్యాయని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంకలు తెలిపారు. కార్యక్రమంలో పీపీ విజయసుధ, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింహులు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహ్మాచారి, యామినిలు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్, సెప్టెంబర్ 28: హుస్నాబాద్ కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మున్సిఫ్‌కోర్టు జడ్జి ప్రారంభించారు. అనంతరం పలు కేసులపై విచారణ జరిపారు. లోక్ అదాలత్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 428కేసులు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 273కేసులు మొత్తం 701కేసులు పరిష్కార మయ్యాయని కోర్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ జడ్జి కృష్ణతేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, ఏజీపీ సదానందం, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానం

ఎమ్మెల్యే పల్లాను సన్మానిస్తున్న ఏకానందం

చేర్యాల, సెప్టెంబర్ 28 : మండల పరిధిలోని ఆకునూరులో ఉన్న భవానీ రుద్రేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పల్లాను ఏకానందం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. శరన్నవరాత్రి ఉత్సవాల వివరాలు తదితర అంశాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఉత్సవాలకు హాజరవుతానని ఎమ్మెల్యే తెలియజేశారని ఆయన తెలిపారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్లన్నను దర్శించుకున్న అధికారులు

చేర్యాల, సెప్టెంబర్ 28 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్‌కుమార్, డీజీ ఎం డీజీఎం వివేక్‌చంద్రజస్వాల్, ఆర్ఎం అరుణజ్యోతి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్ బ్యాంకు ఉన్నతాధికారులకు మల్లన్న జ్ఞాపిక ను అందజేశారు. అనంతరం సీజీఎం మాట్లాడుతూ.. కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో భక్తులతో పాటు మండల ప్రజల కోసం ఎస్‌బీఐ శాఖను త్వరలో ఏర్పాటు చేయనున్నామని, అందుకు కావాల్సిన నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు.

చేర్యాల మాదిగ సామాజికవర్గం అధ్యక్షుడి ఎన్నిక

నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న కులస్తులు

చేర్యాల, సెప్టెంబర్ 28 : పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో ఉన్న రేణుకామాత ఆలయంలో శనివారం మాదిగ సంఘం అధ్యక్షుడి ఎన్నిక జరిగింది. కులస్తులు సమావేశం ఏర్పాటు చేసుకుని చేర్యాల మాదిగ సామాజికవర్గం అధ్యక్షుడిగా ముస్త్యాల నాగేశ్వర్‌రావును ఎన్నుకున్నారు. సమావేశంలో కుల సంఘం ప్రతినిధి పరమేశ్వర్, అర్‌అండ్‌బీ రిటైర్డ్ ఈఈ బాల్‌నర్సయ్య, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ కిష్టయ్య, న్యాయవాదులు మనోహర్, స్టీవెన్, నాయకులు రత్నం, ఎల్లీషా, భాస్కర్, సూరయ్య, నర్సయ్య, యాదయ్య, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

బతుకుదెరువు కోల్పోయాం ఆదుకోండి

తహసీల్దార్ బాల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

వర్గల్, సెప్టెంబర్ 28: తిండిగంజలు పండే పంట చేన్లను కోల్పోయాం, ప్రభుత్వం ఇస్తానన్న గూడు ఇవ్వకపాయే, భూములిచ్చి నోట్లో మట్టిపోసుకున్నం ఎలాగైనా మాకు ఆసరా కల్పించి ఆదుకోవాలని వర్గల్ మండల భూనిర్వాసితులు తహసీల్దార్ బాల్‌రాజ్‌తో మొరపెట్టుకున్నారు. భూనిర్వాసితులు చేస్తున్న నిరవధిక నిరసన కార్యక్రమం శనివారం నాటికి ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా భూనిర్వాసితులతో మాట్లాడేందుకు వచ్చిన తహసీల్దార్‌తో బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. కార్యక్రమంలో భూనిర్వాసితుల జేఏసీ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

చేర్యాల, సెప్టెంబర్ 28 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సీపీఎం కార్యకర్తలు అలుపెరుగని పోరాటం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని శభాష్‌గూడెం గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ మహాసభ దాసరి కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలను కలిసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా దండ్ల రమేశ్, సోషల్ మీడియా బాధ్యుడిగా బొడ్డు ప్రకాశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రాళ్లబండి శశిధర్, కొంగరి వెంకట్‌మావో, మోకు దేవందర్‌రెడ్డి, నాగపురి కనకయ్య, గొర్రె శ్రీనివాస్, ఇస్మాయిల్, రంజిత్‌రెడ్డి, బాలు,కొమురయ్య, సంపత్, మౌనిక, లలిత, భాను పాల్గొన్నారు.

బెజ్జంకిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

సమావేశంలో నివేదిక చదివి వినిపిస్తున్న సామాజిక తనిఖీ బృంద సభ్యుడు

బెజ్జంకి,సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృంద సభ్యులు గ్రామాల్లో చేపటిన పనులపై క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదికను ప్రజావేదిక ముందు చదివి వినిపించారు. దీంతో రూ.లక్ష జరిమాన, రూ.30,697 రికవరీకి అడిషనల్ డీఆర్డీవో బాలకృష్ణ ఆదేశించారు. డీఆర్డీవో ఏపీడీ శివాజీ,ఎంపీడీవో ప్రవీణ్, ఎస్ఆర్‌పీ స్వామి, క్యూసీ సంతోష్‌రెడ్డి, అంబుడ్స్ పర్సన్ ఖాజా ఆరీఫ్ సాబేరి పాల్గొన్నారు.

టీజీవో సిద్దిపేట జిల్లా కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నికైన టీజీవో జిల్లా కమిటీ

సిద్దిపేట, సెప్టెంబర్ 28: తెలంగాణ గెజిటెట్ ఉద్యోగుల సంఘం (టీజీవో) జిల్లా కమిటీని ఎన్నుకొన్నారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా శ్రీరాంరెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆసోసియేట్ అధ్యక్షుడిగా కొండల్‌రెడ్డి, కోశాధికారిగా నర్సింహ, ఉపాధ్యక్షులుగా సురేశ్, సుజాత, జయశ్రీ, సంయుక్త కార్యదర్శులుగా రాధిక, ఖాజా, సువర్ణాదేవి, కార్యాలయ కార్యదర్శిగా ఆయోధ్యరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నర్సింహులు, ఈసీ మెంబర్లుగా భాస్కర్‌రెడ్డి, పరశురాంరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పూర్ణచందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా వినయ్‌కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీనివాస్, క్రీడ కార్యదర్శిగా శ్రీనివాస్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీజీవో అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఉపేందర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రావు, పరమేశ్వర్‌రెడ్డి, దీపారెడ్డి, యాదగిరి పాల్గొని నూతన కమిటీని అభినందించారు.

ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులపై సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న జనగామ ఆర్డీవో కొమురయ్య

మద్దూరు (ధూళిమిట్ట), సెప్టెంబర్ 28: ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులపై జనగామ ఆర్డీవో కొమురయ్య శనివారం తహసీల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ముసాయిదా ఓటరు జాబితాపై ఫిర్యాదులు ఏమైనా వస్తే స్వీకరించి వచ్చే ఏడాది జనవరి 6న కొత్త ఓటరు జాబితాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ సంజయ్‌కుమార్, ఆర్ఐ రమేశ్, జూనియర్ అసిస్టెంట్లు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బ తిన్న పంటల పరిశీలన

గజ్వేల్, సెప్టెంబర్ 28: మండల పరిధిలోని పిడిచేడ్, ర్యాగట్లపల్లి, బయ్యారం గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న పంటలను శనివారం వ్యవసాయాధికారులతో కలిసి ఏరువాక శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ బాబునాయక్, ఏవో నాగరాజు, ఏఈవోలు గణేశ్, జ్యోతి, మాధవి, రైతులు రంగారెడ్డి, అశోక్, పిట్ల స్వామి, శ్రవణ్, పవన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

గౌతోజిగూడ నిందితులను అరెస్టు చేయాలి

గజ్వేల్, సెప్టెంబర్ 28: సాంఘిక బహిష్కరణ చేసిన గౌతోజిగూడ నిందితులను అరెస్టు చేయాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు డీబీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంజీవ్, ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, కార్యదర్శి దయాసాగర్‌పాల్గొన్నారు.

రాయపోల్ ఎంఈవోగా సత్యనారాయణరెడ్డి

రాయపోల్, సెప్టెంబర్ 28: రాయపోల్ ఎంఈవోగా రామ్‌సాగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో హెచ్ఎంలు నాగరాజు, బేగంపేట, ఉన్నత అంజిరెడ్డి, సీఆర్పీలు యాదగిరి, స్వామిగౌడ్, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

అక్టోబర్ 1న ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలు

హుస్నాబాద్, సెప్టెంబర్ 28: హుస్నాబాద్ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్ పోటీలు అక్టోబర్ 1న నిర్వహించనున్నట్లు కన్వీనర్ సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. హుస్నాబాద్‌లోని మినీ స్టేడియంలో జరిగే ఈ పోటీల్లో అండర్-14, 17విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. అండర్-14విద్యార్థులకు 5 అథ్లెటిక్స్‌లో, అండర్-17 విద్యార్థులకు 9 రకాల అథ్లెటిక్స్‌తో పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తమ పాఠశాల నుంచి పోటీలకు హాజరయ్యే వారి వివరాలను, బోనఫైడ్, ఆధార్‌కార్డులతో ముందస్తుగా తెలియజేయాలని కోరారు.

జీవో 25ను సవరించాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 28: పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 25ను సవరించాలని శనివారం ఎంఈవో వరదరాజులకు పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్, టీపీటీఎఫ్, యూటీఎఫ్, ఎస్‌టీయూ, డీటీఎఫ్, ఎస్‌జీటీయూ, టీపీయూఎస్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, సెప్టెంబర్ 28: సర్దుబాటు జీవో నం 25ను ప్రభుత్వం వెంటనే సవరించాలని కోరుతూ జీఎస్‌టీవో, యూఎస్‌పీసీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులు నల్లా బ్యాడ్జీలు ధరించి శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. నిరసన తెలిపిన వారిలో సంఘ నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, శంకరాచారీ, రవీందర్, మాలతీ, రజనీష్, షాబుద్దీన్, శ్రీనివాసరావు, నాగయ్య, సరిత తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

సతీష్‌కుమార్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోహెడ, సెప్టెంబర్ 28: హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను హన్మకొండలోని ఆయన నివాసంలో శనివారం టీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఆయన జన్మదినాన్ని ముందస్తుగా వేడుకలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు కొక్కుల సురేష్, గవ్వ వంశీధర్‌రెడ్డి, భీంరెడ్డి రాజిరెడ్డి, తిప్పారపు శ్రీకాంత్, తోట ఆంజనేయులు, పొన్నాల లక్ష్మన్, పోలవేని కుమారస్వామి, గవ్వ కిషన్‌రెడ్డి, బబ్బురు శ్రీనివాస్, పెరుగు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీడ్ బాల్స్ తయారు చేసిన వనితా క్లబ్

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 28: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు తలపెట్టిన కోటి సీడ్ బాల్స్ తమారీలో భాగంగా సిద్దిపేట వనితా క్లబ్ ఆధ్వర్యంలో 10,800 సీడ్ బాల్స్‌ని స్వయంగా తయారు చేశారు. ఈ కార్యక్రమానికి గంప శ్రీనివాస్ హాజరై సీడ్ బాల్స్‌ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మంచి చేయాలనే లక్ష్యంతో సీడ్ బాల్స్ తయారీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు నేతి వేణు, మంకాల శ్రీనివాస్, కృష్ణవేణి, మర్యాల వాణి, వీరేశం, ఉమారాణి, కవిత, అనిత పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రెబీస్ దినోత్సవం

సిద్దిపేట, సెప్టెంబర్ 28: సిద్దిపేట ప్రాంతీయ పశు వైద్యశాలలో ప్రపంచ రెబీస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు రెబీస్ టీకాలు వేసినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పి.జగత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఏనిమల్ బర్త్ కంట్రోల్ సెంట్రల్‌లో కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 34 కుక్కలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యులు విజయ సారథి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌లో వరల్డ్ హార్ట్ డే

సిద్దిపేట, సెప్టెంబర్ 28: సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పురా అర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌లో వరల్డ్ హార్ట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాసర్‌పురా, అంబేద్కర్ నగర్‌లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి బీసీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ అధికారి నారాయణరావు, వైద్యులు శ్రీకళ, సాయికిరణ్, కోఆర్డినేటర్లు రాజేందర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

108 ఈఎంటీ ఎల్లప్పకు ఉత్తమ అవార్డు

దుబ్బాక, సెప్టెంబర్ 28: 108 అంబులెన్సులో ఉత్తమ సేవలు అందించినందుకు ఎల్లప్పకు స్టార్ ఈఎంటీ అవార్డు అందజేశారు. గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఎల్లప్పకు ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్ ఆయనకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి

దుబ్బాక, సెప్టెంబర్ 28: కరెంట్ షాక్‌తో ఓ రైతు మృతి చెందిన విషాద ఘటన శనివారం దుబ్బాక నియోజకవర్గంలో జరిగింది. వివరాలు... అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని ఎనగుర్తికి చెందిన రైతు కమటం యాదగిరి (48) శనివారం వ్యవసాయ పొలం వద్ద బోరు మోటరు పని చేయకపోవడంతో మరమ్మతు చేసేందుకు సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. ట్రాన్సుఫార్మర్ జంపర్ రాడ్‌కు తగిలిన యాదగిరి కరెంట్‌షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడి తండ్రి లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు భూంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

కోహెడ ఎంఈవోగా పద్మయ్య

కోహెడ, సెప్టెంబర్ 28: కోహెడ ఇన్‌చార్జి ఎంఈవోగా బస్వాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పద్మయ్యను బస్వాపూర్ మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేశ్ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా పద్మయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. పకార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడీ ఇక్బాల్, నాయకులు జ్యోతి ఆంజనేయులు, మాంకాళ రమేశ్, తాటిపాముల తిరుపతి, తాటిపాముల శ్రీనివాస్, గోండ రవీందర్, వరికోలు మల్లేశం తదితరుల ఉన్నారు.

నాణ్యమైన ఆహారం అందేలా చూడాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆహార కమిషన్ చైర్మన్, కలెక్టర్

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 28: జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైప పౌష్టికాహారం అందేలా పర్యవేక్షించాలలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు జిల్లా అధికారులకు సూచించారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని కేజీబీవీ, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం, చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూళ్లను ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత చట్టం2013 జిల్లాలో అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, పౌరసరపరాల మేనేజరు ప్రవీణ్, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, డీడబ్ల్యూవో శారద, జిల్లాలోని అన్ని మండలాల తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, రెసిడెన్షియల్ స్కూల్లో డీసీవోలు తదితరులు పాల్గొన్నారు.

ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

హుస్నాబాద్, సెప్టెంబర్ 28: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన మిత్రమండలి-87బ్యాచ్ ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి సహకారంతో ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం నరేందర్‌రెడ్డిని చైర్‌పర్సన్‌తో పాటు ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, హెచ్ఎం వెంకటయ్య, మిత్రమండలి ప్రతినిధులు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య, మోహన్, రవీందర్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం కమిటీ ఎన్నిక

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 28 : విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా కమిటీని శనివారం కొండపాక గాయత్రి ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామడుగు నర్సింహాచారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడిగా బూర్గోజు బ్రహ్మచారి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కొత్తపల్లి బ్రహ్మచారి, శీలవంచ కృష్ణ చారి, పలు జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వెటర్నరీ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

సిద్దిపేట, సెప్టెంబర్ 28: వెటర్నరీ అసోసియేషన్ జిల్లా కమిటీని ఎన్నుకొన్నారు. శనివారం సిద్దిపేట సిద్దిపేట పబ్లిక్ సర్వెంట్స్ హోమ్‌లో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్, కార్యదర్శిగా సయ్యద్ పాషా, అసోసియేట్ అధ్యక్షుడిగా యాదయ్య, కోశాధికారిగా సతీశ్ ఎన్నికయ్యారు. టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడిగా గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శిగా కోమండ్ల విక్రంరెడ్డి, వెటర్నరీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సురేశ్, కార్యదర్శిగా అభిషేక్‌రెడ్డి, సహాధ్యక్షుడిగా రతన్, ఉపాధ్యక్షురాళ్లుగా తారా, సుజాత ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు టీఎన్‌జీవో సహ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

అలరించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు

వేడుకల్లో బతుకమ్మలు, విద్యార్థులతో ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

హుస్నాబాద్, సెప్టెంబర్ 28: హుస్నాబాద్‌లోని ఆల్ఫోర్స్ పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం అలరించాయి. విద్యార్థులు ప్రత్యేక వస్త్రాలంకరణతో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఉపాధ్యాయులు పేర్చిన పెద్ద బతుకమ్మ ఆకట్టుకుంది. బతుకమ్మలను ఒకచోట పెట్టి ఆటపాటలతో అలరించారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆటపాటల్లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. పాఠశాలలో బతుకమ్మ పండుగ వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపించింది.

కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి

మూసి ఉన్న మూత్రశాలలను పరిశీలిస్తున్న నాయకులు

బెజ్జంకి, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. కళాశాలలో ఇటీవల ప్రారంభించిన మూత్రశాలలు మూసి ఉండడాన్ని శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రారంభించిన 2వ రోజే మూత్రశాలలు మూసివేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, బిగ్గుళ్ల మోహన్, సుమన్, పోట్లపల్లి శివ, రాగుల ప్రశాంత్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

బెజ్జంకి, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సమావేశం నిర్వహించ